విశాలాంధ్ర
శ్రీకాకుళం
పేజ నెం. 9
శనివారం 1, మార్చి, 2025



బిల్డింగ్ ప్లాన్ దరఖాస్తులు పెండింగ్‌లో పెట్టొద్దు

మున్సిపల్ కమిషనర్ రామారావు

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి టౌన్ ప్లానింగ్ విభాగంలో పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలి కమీషనర్ రామారావు అన్నారు. శుక్రవారం పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ విభాగమునకు సంబంధించి కమిషనర్ అధ్యక్షతన ఓపెన్ ఫారంను నిర్వహించారు. ఈ సమావేశంలో టౌన్ ప్లానింగ్ విభాగముకు సంబంధించిన పెండింగ్లో ఉన్న దరఖాస్తులు అన్నిటిని త్వరితగతిన పూర్తి చేయవలసినదిగాను, ఆక్రమణ పన్నులు, అడ్వర్టైజ్మెంట్ పన్నులను పూర్తి శాతం వసూలు చేయవలసినదిగా కమిషనర్ ఆదేశించారు. ఈ ఓపెన్ ఫారంలో టౌన్ ప్లానింగ్ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమం విస్మరించిన బడ్జెట్ : స్వామ్నా రాష్ట్ర అధ్యక్షులు నల్లి ధర్మారావు

విశాలాంధ్ర - శ్రీకాకుళం : రాష్ట్ర బడ్జెట్లో జర్నలిస్టుల సంక్షేమాన్ని గాలికి వదిలేసిన సంప్రదాయం కూటమి ప్రభుత్వం కూడా కొనసాగించిందని చిన్న, మధ్య తరహా వార్తాపత్రికల సంఘం (స్వామ్నా) రాష్ట్ర అధ్యక్షులు నల్లి ధర్మారావు ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత కేంద్ర బడ్జెట్ లోనే కాకుండా, అన్ని రాష్ట్రాల బడ్జెట్లలోనూ జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలన్న ఆలోచన ఏ ప్రభుత్వానికి రాలేదని గుర్తు చేశారు. అయితే, కాలక్రమంలో కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు సీనియర్ జర్నలిస్టులకు పింఛన్లు మంజూరు చేశాయని, జర్నలిస్టుల సంక్షేమ నిధికి, ప్రమాద బీమాకు, ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణానికి ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకున్నాయని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో బస్సు ప్రయాణ రాయితీ, ఆరోగ్యశ్రీ, సంక్షేమ నిధి వంటి పథకాలకు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు మాత్రమే చొరవ తీసుకున్నారని, జిల్లా కేంద్రాలలో ప్రెస్ క్లబ్ ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేశారని, మండల స్థాయి జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు ఇవ్వాలన్న నిర్ణయం తీసుకున్నారని ధర్మారావు గుర్తు చేశారు. కానీ, ఇళ్ల స్థలాలు, ఇళ్ల నిర్మాణానికి ప్రత్యేకంగా ఎటువంటి జీవోలు ఇవ్వకుండా, దరిద్రరేఖ దిగువన ఉన్నవారిగానే గుర్తించి, స్థానిక ప్రజా ప్రతినిధుల ఉదారతతో జర్నలిస్టులకు కూడా మంజూరు చేశారని తెలిపారు. జగన్ ప్రభుత్వానికి ముందు ఇటువంటి ప్రత్యేక జీవోల కోసం ఏపీయూడబ్ల్యూజే ఒక ఉద్యమం చేసిందని, ఆ విషయం ముఖ్యమంత్రి కే కాకుండా ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కూడా తెలుసునని అన్నారు. జగన్ ప్రభుత్వం ప్రకటించిన నవరత్నాలు మేనిఫెస్టోలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అనే అంశాన్ని చేర్చిందని చెబుతూ, పదవీకాలం ముగిసే చివరి రోజుల్లో రకరకాల షరతులతో ఒక జీవో విడుదల చేసినా, అమలు కాలేదని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమ పట్ల ఏ రాజకీయ పార్టీ ప్రత్యేకంగా ఏ ఎన్నికల్లోనూ ప్రస్తావించకపోవడం బాధాకరమన్నారు. కాల గమనంలో ఎన్నో అనుభవాలను చూసిన ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా, జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరించడం అన్యాయమని ధర్మారావు ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడిటేషన్ల పాలసీని ప్రకటించకుండా, పాత వాటిని పొడిగించడంలోనే ఈ ప్రభుత్వ చిత్తశుద్ధి అర్థమవుతుందని అన్నారు. జగన్ ప్రభుత్వం ఐదేళ్లలో ఇదే విధానం అవలంబించిందని, దీన్ని చంద్రబాబు ప్రభుత్వం కొనసాగించడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. సీనియర్ జర్నలిస్టులకు పింఛన్లు, అర్హత గల జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్ల నిర్మాణాలు, సంక్షేమ నిధి, జర్నలిస్టుల బిడ్డలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో 50% ఫీజు రాయితీ వంటి వాటికి ప్రత్యేకంగా జీవోలు, బడ్జెట్ కేటాయింపులు జరగాలని అన్నారు. ప్రజాస్వామ్యానికి ప్రాణ వాయువు వంటి మీడియా ప్రతినిధుల కోసం ఈ బడ్జెట్ లో కూడా ఏమాత్రం కేటాయింపులు లేకపోవడం జర్నలిస్టు సమాజాన్ని ఆవేదనకు గురిచేస్తోందని, బడ్జెట్ ఆమోదం జరిగిన తర్వాత కూడా తగిన నిర్ణయాలు తీసుకోవడానికి ప్రభుత్వానికి అధికారం ఉందని, కొద్ది రోజుల తర్వాత నైనా తగిన నిర్ణయాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిని ధర్మ రావు కోరారు.

అన్ని వర్గాలకు ఆమోదయోగ్యమైన బడ్జెట్

విశాలాంధ్ర - నరసన్నపేట : రాష్ట్రంలోని అన్ని వర్గాలకు, అన్ని రంగా లకు ఆమోదయోగ్యమైన బడ్జెట్‌ను రాష్ట్ర ముఖ్య మంత్రి, చంద్రబాబు నాయుడు రూపొందించారని కళింగ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్, సీనియర్ అడ్వకేట్, రోణంకి కృష్ణంనాయుడు అన్నారు. శుక్రవారం ఆయన విశాలాంధ్రతో మాట్లాడుతూ స్వర్ణాంధ్ర- 2027 లక్ష్యాన్ని సాధించే విధంగా రూపొందించిన ఈ బడ్జెట్ రాష్ట్రాన్ని ప్రగతి మార్గంలో నడిపిస్తోందన్నారు. అలాగే సూపర్ సిక్స్ పథకాలకు ఈ బడ్జెట్‌లో పెద్దపీట వేశారన్నారు. రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకునే దిశగా రూ.48 వేల కోట్లు, జల వనరుల శాఖకు రూ.18,020 కోట్లు కేటాయించారన్నారు. అంతే కాక అన్నదాత సుఖీభవ పథకం క్రింద ప్రతీ రైతుకు రూ.20 వేలు అందించేలా నిధులు కేటాయించారని అన్నారు. సుమారు రూ.3.22 లక్షల కోట్లతో రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి, పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ గతం కన్నా మెరుగ్గా ఉందన్నారు. అలాగే 2047వ సంవత్సరం నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని మార్చాలని, లక్ష్యంగా పెట్టుకొని వ్యవసాయ బడ్జెట్‌ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, కింజరాపు అచ్చెన్నాయుడు ప్రవేశ పెట్టారని రాష్ట్ర చైర్మన్, కృష్ణంనాయుడు అన్నారు.

మండలంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు



విశాలాంధ్ర - ఆమదాలవలస : మండలంలోని గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎంజీఎన్ఆర్జీఎస్ వై నిధు లు మంజూరైనట్లు ఆముదాలవలస శాసన సభ్యులు, పియుసి చైర్మన్ కూన రవికుమార్ కార్యాలయం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండ లంలో 94 అభివృద్ధి కార్యక్రమాలకు గాను 846 లక్షలు ఉపాధి హామీ నిధులు విడుదల చేస్తున్నట్లు ఆ ప్రకటనలు వివరించారు. గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కు రవికుమార్ ధన్యవాదాలు తెలిపారు.

నేడే ప్రజా దర్బార్ నేడు ప్రజా దర్బార్...

ఆముదాలవలస తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే రవికుమార్ అధ్యక్షతన ప్రజా దర్బార్ నిర్వహించనున్నారు. ఆముదాలవలస నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజాదర్బార్లో వివరిస్తే సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నారని టిడిపి కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వం అందించే వివిధ పథకాలకు అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు అందించాలన్నారు. నియోజకవర్గంలోని పొందూరు ఆముదాలవలస బూర్జ సరుబుజ్జిలి మండలాలతో పాటు మున్సిపాలిటీ లో ఉన్న అర్హులు ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ ప్రజా దర్బార్ ఎమ్మెల్యే పియుసి చైర్మన్ కూన రవికుమార్ వారం ఉదయం నుంచి నిర్వహించనున్నారు.

సూది కొండ బాధితులకు న్యాయం చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి సూది కొండ ప్రాంతంలో గల సర్వే నంబర్ 51లో ఉన్న పేదల ఇల్లు, ఇళ్ల స్థలాలను కూల్చివేయడం సరికాదని,ఇల్లు, ఇళ్ల స్థలాలు కోల్పోయిన బాధితులకు న్యాయం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్. గణపతి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు వంకల మాధవరావు, సీపీఐ పలాస నియోజకవర్గ కార్యదర్శి చాపర వేణుగోపాల్ లు అన్నారు. శుక్రవారం పలాస తహసిల్దార్ కార్యాలయం ముందు బాధితులతో కలిసి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూది కొండ ప్రాంతంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు మేము వ్యతిరేకం కాదని, కానీ అక్కడ నివసిస్తున్న పేద ప్రజలకు ప్రత్యామ్నాయంగా పునరావాసం కల్పించి వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. పేద ప్రజలు నివాసం ఉంటున్న భూములే పాలకులకు అవసరమయ్యాయా..? అని ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ ప్రాంతంలో బడాబాబులు చేతులలో ఉన్న భూములు జోలికి పోకుండా పేద ప్రజల నివసించేందుకు కట్టుకున్న ఇళ్లకు నోటీసులు ఇవ్వకుండా కూల్చడం దారుణమన్నారు. అభివృద్ధి పేరుతో బలవంతపు భూసేకరణ అన్యాయ మని, పేదలకు న్యాయం చేయాలని కోరారు. వారికి న్యాయం జరిగే వరకూ వామ పక్షాలు పోరాడుతాయని హెచ్చరించారు. 51 సర్వే నెంబర్ బాధి తులను ఆదుకోవాలని, కూల్చిన ఇళ్లకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టులకు కాలనీ ఇల్లు నిర్మించి పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరారు. అనంతరం పలాస తహసిల్దార్‌కు వినతి పత్రం అందించారు. దీనిపై స్పందించిన తహసిల్దార్ టి.కళ్యాణ్ చక్రవర్తి బాధితులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి ఇల్లు కోల్పోయిన బాధితులకు ఇల్లు స్థలాలు, ఇల్లు నిర్మాణం చేసే విధంగా ముందుకు తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మొజ్జాడ యుగంధర్, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్ రవి, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి హరి ప్రసాద్ బాధితులు పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి ఓర్వలేక పోతున్నారు

టీడీపీ సీనియర్ నాయకులు జగన్నాథం నాయుడు

విశాలాంధ్ర - రణస్థలం : పంచాయతీలో ఐదేళ్లుగా నిలిచిపోయిన అభివృద్ధి పనులను తాను చేస్తుంటే కొంతమంది ఓర్వలేక తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని టిడిపి సీనియర్ నేత మాజీ సర్పంచ్ పిసిని జగన్నాథం నాయుడు అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. కోస్టా గ్రామంలో కొన్నేళ్లుగా స్మశాన వాటికకు రహదారి లేక పంచాయతీ ప్రజలు ఎన్నో అవస్థలు పడుతున్నారన్నారు. ఈ రహదారి ఏర్పాటు నిమిత్తం 23.08.2024 నాడు కోష్ట గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి గ్రామసభ కార్యక్రమంలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వర్ రావుకి గ్రామ యువకులు వినతిపత్రం అందజేసారని తెలిపారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో కూడా స్థానిక యువకులు వినతిపత్రాన్ని ఇచ్చారన్నారు. ఈ మేరకు గ్రామ సర్పంచ్ అభివృద్ధి పనులపై దృష్టి మరల్చకపోవడంతో గ్రామ ప్రజల ప్రయోజనార్థం, వారి అవసరాల కొరకు ఇటీవల పలు సీసీ రోడ్లు వేయిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే స్మశాన వాటిక రోడ్డు నిమిత్తం బుధవారం నాడు జె.సి.బి.తో మట్టి తవ్వకం చేపట్టామన్నారు. ఈ క్రమంలో అడ్డుగా ఉన్నటువంటి మొక్కలను తొలగించి, పక్కనపెట్టి తర్వాత వేరే స్థానంలో నాటడానికి ఏర్పాట్లు చేసుకున్నామన్నారు. ఈ పనులన్నీ రెవెన్యూ అధికారి దృష్టిలో పెట్టి చేస్తున్నామని తెలిపారు. గతంలో లక్షలాది రూపాయల బిల్లులు రాకపోయినప్పటికీ పంచాయతీని అభివృద్ధి చెందించాలనే ఉద్దేశంతో పనులు చేపడుతున్న నాపై ఇలాంటి దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటు అన్నారు.

ముద్దాడపేటలో సైన్స్ ఎగ్జిబిషన్

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : మండలం ముద్దాడపేట ప్రాథమిక పాఠశాలలో సైన్స్ డే సందర్భంగా శుక్రవారం సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఎంఈవోలు కె. పున్నయ్య, జి. రాజ్ కిశోర్ లు మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలన్నారు. ప్రాథమిక పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించడం అభినందనీయమన్నారు. బొంతలకోడూరు స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం బొడ్డేపల్లి విజయమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీజేపీ అధ్యక్షురాలును కలిసిన ఎన్ఈఆర్

విశాలాంధ్ర - రణస్థలం : విజయవాడలో ఎమ్మెల్యే సుజనా చౌదరి నివాసంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన బీజేపీ శాసనసభ పక్ష సమావేశంలో ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు పాల్గొని పలు విషయాలను చర్చించారు.

దర్జీల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - మందస : ప్రభుత్వం దర్జీల సమస్యలు పరిష్కరించాలని రెక్కాడితేనే డొక్కా నిండే దర్జీల కుటుంబాలను ఆదుకోవాలని కార్మిక సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్ వివి.రమణమూర్తి కోరారు. శుక్రవారం మందసలో టైలర్స్ డే దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం గంటల తరబడి కుట్టుమిషన్ వద్ద కూర్చుని దుస్తులు కుట్టాల్సి వస్తుందని దీనివల్ల దర్జీలకు అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 50 ఏళ్ల వయసు దాటిన దర్జీలకు సామాజిక పింఛన్లు మంజూరు చేయాలని కుట్టుమిషన్లు, పరికరాలు ఉచితంగా సరఫరా చేయాలని కోరారు. టైలరింగ్ షాపులకు ఉచితంగా విద్యుత్ సదుపాయం కల్పించాలని సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని కోరారు. అర్హులైన టైలర్ల కుటుంబాలకు కాలనీ ఇల్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. టైలర్ల కుటుంబాలకు ఉచిత ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేసి అనారోగ్యంతో మరణించిన టైలర్ల కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు ఆర్.తారకేశ్వర రావు, బి.హరికృష్ణ రెడ్డి, నటరాజు, బి.శంకరరావు, కే.లక్ష్మణరావు, కే.సంతోష్, టి.అవినాష్, డి.గాంధీ, ఎస్.సూర్య నారాయణ, కంచుమాయి ట్రాలీ రిక్షా కార్మిక సంఘం అధ్యక్షులు బిసాంబ మూర్తి, నాయకులు ఎస్ బాలరాజు, ఎం.కామేసు పాల్గొన్నారు.

సారవకోట తాగునీటి సమస్య పరిష్కరించండి

విశాలాంధ్ర - జలుమూరు : మండల కేంద్రం సారవకోట గ్రామంలో కొన్ని వీధుల్లో తాగునీటి సమస్య ఉందని మండల ఉపాధ్యక్షులు గుణ పూర్ రామారావు అన్నారు. గతంలో జరిగే మండల సమావేశంలో అధికారులు పాలకుల దృష్టికి తీసుకువెళ్లాలని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని ఆయన అన్నారు. ఇప్పటికైనా పాలకులు అధికారులు పరిశీలించి శనివారం జరిగే మండల సమావేశంలో నిర్ణయం తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటింటా కొళాయిని అందరికీ అందజేయాలని ఆయన పాలకులకు కోరారు.

కోటి మంది కార్యకర్తలు సభ్యత్వాన్ని నమోదుచేసుకున్న పార్టీ 'టీడీపీ'

విశాలాంధ్ర - నరసన్నపేట : రాష్ట్రంలో కోటి మంది టిడిపి కార్యకర్తలు సభ్యత్వాన్ని నమోదు చేసుకున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని, నియోజకవర్గ సోషల్ మీడియా ఇంఛార్జ్, బగ్గు అర్చన అన్నారు. శుక్రవారం పట్టణంలో 13వ వార్డ్ పరిధిలో దేశం పార్టీ కుటుంబాలకు పార్టీ సభ్యత్వ ధృవ పత్రాలు ఆమె అందచేశారు. అనంతరం అర్చన మాట్లాడుతూ నియోజకవర్గంలో గౌరవ శాశనసభ్యులు పిలుపు మేరకు సుమారు 52,000కు పైగా సభ్యత్వం నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవటం చరిత్రన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ ప్రతీ కుటుంబానికి అండగా ఉంటుందని, టిడిపి కార్యకర్తలు, నాయకుల సంక్షేమం కోసం పార్టీ జాతీయ అధ్యక్షులు, చంద్రబాబు నాయుడు, యువ నాయకులు, లోకేష్ ప్రతిష్టాత్మకంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డ్ మెంబర్, బతకల సంతోషి, టిడిపి నాయకులు, గొద్దు చిట్టిబాబు, శిమ్మ చంద్రశేఖర్, కింజరాపు రామారావు, బోయిన సతీష్, అడపా చంద్రశేఖర్, రావాడ గణపతిరావు, గొండు గోపి, మదీనా, గుణుపురం రామలక్ష్మీ, పుచ్చల కల్పన, బలగ భారతి, బతకల గోపి, గొలివి రామారావు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

జీవితంలో సైన్స్ అనేది ఒక భాగం

విశాలాంధ్ర - టెక్కలి : జీవితంలో సైన్స్ అనేది ఒక భాగమని డైరెక్టర్ బరాటం శ్రీనివాసరావు అన్నారు. అమ్మ ఒడి ఇంగ్లీషు మీడియం హైస్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సివి రామన్ చిత్రంపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మానవ దైనందిన జీవితంలో సైన్స్ అనేది ఒక భాగమని, అందుకు భావి భారత పౌరులుగా మన పూర్వీకులైన శాస్త్రవేత్తలు మనకు ఇచ్చిన ఆ విజ్ఞానాన్ని అందిపుచ్చుకుని, మీరు కూడా అంతటి స్థాయికి ఎదగాలని, అలాగే దేశం యొక్క కీర్తి - ప్రతిష్ఠలు పెంచాలని ఆకాంక్షించారు. అనంతరం ముఖ్యఅతిథి అయిన రిటైర్డ్ తెలుగు ఉపాధ్యాయులు మూల.తాతయ్య మాట్లాడుతూ పిల్లలు వారి వారి ప్రాజెక్టులు ఆలోచనాత్మకంగా మరియు సృజనాత్మకంగా ఉన్నాయని పేర్కొంటూ ఈ జాతీయ విజ్ఞాన దినోత్సవానికి ఆద్యుడు అయిన సివి. రామన్ రామన్ ఎఫెక్ట్, నోబుల్ ప్రైజన్న గుర్తుచేస్తూ మనమంతా ఆయన బాటలో అడుగులు వేసి, సైన్స్ యొక్క గొప్పతనం మరింతగా గొప్పగా ప్రపంచానికి తెలియ చెప్పాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దామోధరరావు మరియు సైన్స్ ఉపాధ్యాయులు రాజు పిల్లలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

లక్షలాది మంది భక్తుల మధ్య శ్రీముఖలింగేశ్వరుని చక్ర తీర్థ స్నానం

విశాలాంధ్ర - జలుమూరు : ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాకుళం జిల్లా శ్రీముఖలింగం లో కొలువై ఉన్న శ్రీ మద్యేశ్వర స్వామి వారి చక్రతీర్థస్నానాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. మహాశివరాత్రి పర్వదిన మొదలుకొని మూడు రోజులు జరిగే ఉత్సవాలు శుక్రవారం పాడ్యమి గడియల్లో స్వామివారి ఉత్సవ విగ్రహాలు ఆలయ గర్భగుడి నుండి మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ వంశపారంపర్య అర్చకులు పంచాది రవి, పంచాది ప్రభాకర్ రావు చేతుల మీదగా విగ్రహాలు అలంకరణతో నంది వాహనాంపై ఏర్పాటు చేసి పలు వీధుల గుండా భారీ భద్రత నడుమ మిరియపల్లి రేవు వంశధర నది లో స్వామివారి చక్ర తీర్థం ఘనంగా నిర్వహించారు. అనేక రకాల పువ్వులతో అలంకరించిన నంది వాహనంపై స్వామివారి లక్షలాది భక్తుల నడుమ బయలుదేరారు. శివనామసరణతో గ్రామమంతాహోరెత్తింది. జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించి కార్యక్రమాన్ని విజయవంతం చేసింది. రెవెన్యూ ఇతర శాఖ అధికారులు సంయుక్తంగా బాధ్యతగా పనిచేయడంతో కార్యక్రమం విజయవంతం అయిది. దేవాదాయ శాఖ సహాయ సంచాలకుల సూచనల మేరకు స్థానిక కార్యనిర్వాహన అధికారి ప్రభాకర్ రావు పర్యవేక్షణలో ఘనంగా జరిగింది శుక్రవారం తెల్లవారుజామునుండే స్వామిని దర్శించేందుకు మన జిల్లా ఇతర జిల్లా నలుమూలల నుండి వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కొందరు భక్తులు గర్భగుడిలోకి వెళ్లలేక ఆలయ ప్రాంగణంలో గోడపై కొబ్బరికాయలు చెల్లించి తిరిగిపోయారు. స్వామివారు చక్రర తీర్థానికి బయలుదేరే సమయంలో వీధులు వేలాది భక్తులతో కిక్కిరి సాయి. ప్రయాణికులకు ఇబ్బందులేకుండా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రెండవ డిపో టెక్కలి డిపో బస్సు ఏర్పాటు చేశారు అయినప్పటికీ వాటికి దీటుగా ఆటోలు హవా పలికింది. తిముడాంగ్రామానికి చెందిన కొందరు స్వామి వారి దర్శనానికి వచ్చే వారందరికీ ఉచిత అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు.

ఇన్ఫోసిస్‌కు 12 మంది కాకినాడ శ్రీ ఆదిత్య విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ఇటీవల ఇన్ఫోసిస్ క్యాంపస్ ఇంటర్వ్యూలో స్థానిక కాకినాడ శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు 12 మంది ఎంపికయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎన్వి వేణు గోపాల్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం విద్యార్థులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ మా కాలేజ్ లో విద్యార్థులకు అకడమిక్ విద్యతో పాటు, కమ్యూనికేషన్ స్కిల్స్ లో శిక్షణ ఇస్తూ, విద్యార్థులను ఇంటర్వ్యూలకు సిద్ధం చేయడం వలన పలు సాఫ్ట్వేర్ కంపెనీలకు విద్యార్థులు ఎంపిక అవుతున్నారన్నారు. డిగ్రీ తో పాటు ఉద్యోగం కల్పన కూడా మా కళాశాల ప్రత్యేకత అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కళాశాల సెక్రటరీ డా. సుగుణా రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ బి.ఈ.వి.ఎల్ నాయుడు, కళాశాల డైరెక్టర్ బి.ఎస్ చక్రవర్తి, వైస్ ప్రిన్సిపాల్ జి.వి. సుబ్రహ్మణ్యం, ప్లేస్మెంట్ ఆఫీసర్ ఆర్.రాజు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

రాష్ట్ర పునర్నిర్మాణానికి పునాదిలా, భవిష్యత్ తరాలకు వారధిలా రాష్ట్ర బడ్జెట్

సీనియర్ న్యాయవాది, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ అన్నెపు భువనేశ్వరరావు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : రాష్ట్ర పునర్నిర్మాణానికి పునాదిలా, భవిష్యత్ తరాలకు వారిదలా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ ఉందని అన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్ అన్ని వర్గాలకూ ఆమోదయో గ్యంగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్రం పూర్తి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ.. రూ.3,22,359 కోట్లతో ప్రభుత్వం బడ్జెట్ లో కేటాయింపులు చేసి, స్వర్ణాంధ్ర నిర్మాణానికి, పేదరికం లేని ఆంధ్రప్రదేశ్ పునర్ నిర్మాణానికి బాటలు వేసిందని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి, హామీల అమలుకు సమాన ప్రాధాన్యం ఇచ్చినట్లు చెప్పారు. పేద, మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలకు అను గుణంగా... బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ రైతు, మహిళల కొనుగోలు శక్తి పెరిగేలా రూపొందించారని ప్రశంసించారు. వ్యవసాయ, అనుబంధ రంగాలకు భారీ ఎత్తున నిధులు కేటాయించడం ద్వారా రైతాంగానికి వెన్నుదన్నుగా కూటమి ప్రభుత్వం నిలుస్తోందని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాల అమలకు నీళ్ల కేటాయించడం అభినందనీయమన్నారు. వైసీపీ చేసిన విధ్వంసాల నుంచి వ్యవస్థలను పునరుద్ధరిస్తూ అనేక సవాళ్లను, సంక్లిష్ట పరిస్థితులను అధిగమించి, రాష్ట్రాన్ని పునర్నిర్మించేలా బడ్జెట్ ను రూపొందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మానవుల శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ బాబు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్కు కూడా ధన్యవాదాలులకు ధన్యవాదాలు తెలియజేశారు.

ఉద్యోగులను పూర్తిగా విస్మరించిన రాష్ట్ర బడ్జెట్

ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్వీ రమణమూర్తి, జి.రమణ

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : 2023 జూలై నుండి అమలు చేయవలసిన 12వ పీఆర్సీ ఇప్పటికే 20 నెలలు ఆలస్యమైనప్పటికీ, శుక్రవారం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో పీఆర్సీ, ఐ.ఆర్ అమలు కొరకు నిధుల కేటాయింపులపై స్పష్టత ఇవ్వలేదని రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆం.ప్ర(ఎస్.టి.యు) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్వీ రమణ మూర్తి, జి.రమణ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సిపిఎస్, జీపిఎస్ కన్నా మెరుగైన పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ఇచ్చిన హామీపై బడ్జెట్లో ఎటువంటి ప్రకటన లేదన్నారు. గత ప్రభుత్వం నుండి ఇప్పటి వరకూ ఉద్యోగులకు రావలసిన వేలకోట్లు బకాయిలపై ఎలాంటి ప్రస్తావన ప్రస్తుత బడ్జెట్ లో లేకపోవడం ఉద్యోగులను తీవ్ర నిరాశ పరిచిందన్నారు. పాఠశాల విద్యకు గత సంవత్సరం 10.15% నిధులు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్లో 9.86% మాత్రమే నిధులు కేటాయించారన్నారు. ఆర్థిక మంత్రి విద్య యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ 'జీవిత కాలానికి ప్రణాళిక వేస్తే ప్రజలకు విద్య నేర్పండి' అని చైనీయుల సామెతను ఉతంకించారని, విద్యారంగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మోడల్ గా తీర్చిదిద్దుతామని ప్రభుత్వం ప్రకటించిందని, కానీ దానికి తగినన్ని నిధులు బడ్జెట్లో కేటాయించ లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందిస్తామని చేసిన ప్రకటనను స్వాగతిస్తున్నామన్నారు. తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వ పాఠశాలలకు మాత్రమే వర్తింపచేసి ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలన్నారు.

అక్రిడిటేషన్లు కాలపరిమితి 3 నెలలు పెంపు

విశాలాంధ్ర - శ్రీకాకుళం : మీ సంస్థల్లో పని చేయుచున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ ప్రతినిధుల పేర్లను మార్చి 3వ తేదీ లోగా అందజేయాలని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె. చెన్నకేశవరావు శుక్రవారం తెలిపారు. అక్రిడిటేషన్లు కాల పరిమితి ఫిబ్రవరి 28తో ముగిసినందు వలన కాలపరిమితిని తే 01.03.2025 ది నుండి తే 31.05.2025 దీ వరకు ప్రభుత్వం పెంచినట్లు పేర్కొన్నారు. మీ మీ మీడియాలలో ప్రస్తుతం పని చేయుచున్న మిత్రులకు అక్రిడిటేషన్లు కాలపరిమితి పెంపు ను అందరికి ఎక్స్ టెన్షన్ జారీ చేయాలా లేదా సంస్థలు ఇచ్చే లేఖలు ఆధారంగా కొంత మందికే జారీ చేయాలనేది లేఖలను మార్చి 3వ తేదీ లోగా డిఐపిఆర్ఓ కార్యాలయంలో లేఖలు అందజేయాలన్నారు. లేఖలు సత్వరమే అందజేస్తే వాటి ఆధారంగా జిల్లా కలెక్టర్, అధ్యక్షులు, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ వారి అనుమతి తీసుకోవలసి ఉందని ఆయన వివరించారు.

సేవలే ఉద్యోగికి గుర్తింపునిస్తాయి : ఎమ్మెల్సీ నర్తు రామారావు

విశాలాంధ్ర - కవిటి : సేవలే ఉద్యోగికి గుర్తింపునిస్తాయని శ్రీకాకుళం శాసనమండలి సభ్యులు నర్తు రామారావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని బొరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వృత్తి విద్య ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి పదవి విరమణ చేసిన సందర్భంగా నిర్వహించిన సత్కార కార్యక్రమానికి ఎమ్మెల్సీ రామారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్థానిక హెచ్ఎం సనపల రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్సీ రామారావు మాట్లాడుతూ అదే పాఠశాలలో చదివి అదే పాఠశాలలో వృత్తి విద్య ఉపాధ్యాయునిగా విధులు నిర్వహించి 40 ఏళ్ల పాటు అదే పాఠశాలలో పని చేసి అదే పాఠశాలలో నేడు పదవీ విరమణ చేసిన వృత్తి విద్య ఉపాధ్యాయులు శంకరరావు ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సంపాదించుకోవడం సంతోషదాయకమని అన్నారు.వృత్తి విద్య ఉపాధ్యాయుల శంకరరావు తను విధి నిర్వహణలో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిస్తూ మరోవైపు స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా సమాజ సేవా కార్యక్రమాలు చేస్తూ ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారని అటువంటి వ్యక్తి నేడు ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంలో పలు అవార్డులు రావడం ఎంతో ఆనందదాయకమని అతను చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని అన్నారు.అనంతరం శంకర్రావు దంపతులను ఘనంగా సత్కరించి జ్ఞాపకలను అందజేశారు. అలాగే పాఠశాల హెచ్ఎం రామకృష్ణ నేతృత్వంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది మెమెంటో అంద జేసి ఘనంగా సత్కరించారు. ఎంపీపీ కడియాల పద్మా ప్రకాష్, స్థానిక సర్పంచ్ బెందాళం శ్రీరామ్ ప్రసాద్ నేతృత్వంలో పంచాయతీ పాలకవర్గం, గ్రామ పెద్దలు, ఇతర పాఠశాలలకు చెందిన పలువురు ఉపాధ్యాయులు, పలువురు ఉద్యోగులు, గ్రామానికి చెందిన పలువురు పెద్దలు, స్నేహితులు, శ్రేయోభిలాషులు ఉపా ధ్యాయులు శంకరరావు దంపతులను సాలులతో సత్కరించి పలు జ్ఞాపికలను అంద జేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి, స్థానిక ఎంపీటీసీ సతీష్ కుమార్, మాజీ ఎంపీటీసీ విజయ్ కృష్ణ, విశ్రాంతి ఇంజనీర్ భాగీరది, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ బల్లెడ సౌమ్య శ్రీపతి, స్థానిక పాఠశాలకు చెందిన పూర్వ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఇతర పాఠశాల చెందిన ఉపాధ్యాయులు, పలువురు అధికారులు, విశ్రాంతి ఉద్యోగులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బారువలో టైలర్స్ దినోత్సవం

విశాలాంధ్ర-సోంపేట: ఈ మండలం బారువ గ్రామంలో శ్రీనూకాలమ్మ అమ్మవారు టైలర్స్ అండ్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్ దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టైలర్లు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం వలె టైలర్లకు భరోసా ఇవ్వాలని కోరారు. 50సంవత్సరాలు దాటిన టైలర్లు పెన్షన్ ఇవ్వాలని, ఉచితంగా కాలనీ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాళిదాసు, బాలక కృష్ణ, ఈశ్వరరావు, రమణ, వినోద్‌కుమార్, సీత, సుధా తదితరులు పాల్గొన్నారు.

సోంపేటలో శ్రీలోకనాధీశ్వర ప్రాథమిక టైలర్స్ సహకార సంఘం ఆధ్వర్యంలో టైలర్స్‌డే ఘనంగా నిర్వహించారు. సీనియర్ టైలర్ గురువులైన కొనవల మల్లేష్ దంపతులకు ఘనంగా సన్మానం చేశారు. కుట్టుమిషన్ సృష్టికర్త అయిన విలియమ్స్ ఓవే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. యూనియన్ గౌరవ అధ్యక్షులు సాహుకారి జాని, అధ్యక్షుడు బుంగ మోహనరావు, కార్యదర్శి దుంప రమేష్ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పలువురు టైలర్లు పాల్గొన్నారు.

సాగునీటి వనరుల అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర-పలాస: పలాస నియోజకవర్గంలో అసంపూర్తిగా మిగిలి ఉన్న సాగునీటి వనరుల అభివృద్ధికి కృషి చేస్తున్నానని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. శుక్రవారం రాజధాని అమరావతిలో జల వనరుల శాఖ కార్యాలయంలో మంత్రి నిమ్మల రామనాయుడుతో పలాస ఎమ్మెల్యే భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆఫ్ షోర్ రిజర్వాయర్, దామోదర్ సాగర్, జంతిబంద రిజర్వాయర్ ల అభివృద్ధిపై చర్చించారు. అన్నదాత అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా ఆఫ్ షోర్ రిజర్వాయర్ అభివృద్ధికి నిధులు కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

వైభవంగా శివపార్వతుల కళ్యాణం

విశాలాంధ్ర - కొత్తూరు: కొత్తూరు మండలం కృష్ణాపురం, మెట్టూరు బిట్టు 1 శ్రీ శ్రీ ఉమా నీలకంటేశ్వరస్వామి వారి దేవాలయంలో శివరాత్రి ఉత్సవాలు భాగంగా ఈరోజు పార్వతీ పరమేశ్వర కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. అనంతరం స్వామివారి సన్నిధిలో అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ రాష్ట్ర తూర్పు కాపు చైర్మన్ మావిడిశ్రీకాంత్, ఎల్. యెన్ పేట. జడ్పిటిసి కిల్లారి త్రినాధరావు, గోగుల వరప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సైన్సు పట్ల అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: విద్యార్థులు విద్యార్థి దశ నుండి సైన్సు పట్ల అవగాహన పెంచుకోవాలని వజ్రపుకొత్తూరు ఎంపిడివో రమేష్ నాయుడు అన్నారు. శుక్రవారం బాతుపురం పంచాయితీ పెదవంక ఎంపిపి పాఠశాలలో నిర్వహించిన సైన్సు దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ లో పరిజ్ఞానం పెరిగితే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆ దిశగా పయనించాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బత్తిని సృజన లక్ష్మణనారాయణ, ప్రధానో పాధ్యాయులు ఆర్. ఢిల్లేశ్వరరావు, చైర్మన్ ఇరోతు లలిత, యూనిటీ ఫౌండేషన్ మరియు గ్రామ పెద్దలు ఆర్మీ సంఘం సహకారం నిర్వహించినట్లు తెలిపారు.

అందరి సహకారంతో ఆంధ్ర మహిళా ఉత్సవ్

విశాలాంధ్ర-మందస: మహిళా సంఘ సభ్యులందరి సహకారంతో ఆంధ్ర మహిళా ఉత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జయప్రదం చేయాలని, వెలుగు ఐటిడిపి అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు మహిళా సంఘాలకు పిలుపునిచ్చారు. శుక్రవారం హరిపురం క్లస్టర్ స్థాయి సిబ్బంది సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని మహిళా సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులను మంచి ప్యాకింగ్ బ్రాండింగ్ సౌకర్యంతో ఓ.ఎన్.డి.సి. (ఓపెన్ నెట్వర్క్ ఇన్ డిజిటల్ కామర్స్) లో నమోదు చేయించి గ్రామీణ మహిళా ఉత్పత్తులను ఆన్ లైన్ విధానంలో ప్రతి పల్లెలో గల మహిళలు కూడా తమ సొంత ఆండ్రాయిడ్ ఫోన్ ద్వారా బుక్ చేసుకుని వినియోగించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్ మీనాక్షి తో పాటు డేటా ఎంట్రీ ఆపరేటర్ రాజారావు, హరిపురం క్లస్టర్ వివోఏలు పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

విశాలాంధ్ర - సంతబొమ్మాళి: విద్యార్థులు బాల్యం నుండియే సైన్సు పట్ల మక్కువ పెంచుకొని దేశ ప్రగతికి ఉపయోగపడే భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బోరుభద్ర ప్రధానోపాధ్యాయులు పి.రామకృష్ణ అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం ను పురస్కరించుకుని పాఠశాల ఆవరణలో ఉన్న సర్ సి.వి.రామన్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు మూఢ నమ్మకాలు విడనాడి చిన్నతనం నుండియే శాస్త్రీయ వైఖరి అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు టి.లోకేశ్వర రావు, డి.ఉమా శంకర్, ఎ.వెంకట రెడ్డి, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాదాన రాజు, వెంకట రెడ్డి, కె.త్రినాధ రావు, డి.ఉమాదేవి,కె.రమణమ్మ, టి.విజయ లక్ష్మి, బి.నాగమణి, కె.తవిటి రెడ్డి, బి.రజని, జి.జగదాంబ, బి.శ్రీనివాసరావు, పి.తిరుపతి రావు, శంకర రావు, గోపాలరెడ్డి, కమల కుమారి, సుశీల దేవి, సాయి శివాని, కృష్ణ, త్రివేణి, పాల్గొన్నారు.

రవీంద్రభారతిలో అంబరాన్ని తాకిన 'సైన్స్ ఎక్స్‌పో' సంబరాలు

విశాలాంధ్ర-నరసన్నపేట: పట్టణంలో పెద్దపేట వీధిలో ఉన్న రవీంద్రభారతి పాఠశాలలో శుక్రవారం పాఠశాల యాజమాన్యం ఏర్పాటు చేసిన సైన్స్ ఎక్స్పో సంబరాలు అంబరాన్ని తాకాయి. విజ్ఞాన శాస్త్రంలో పలు అంశాలను దృష్టిలో పెట్టుకొని, తయారుచేసిన పలు ప్రోజెక్టలు అకట్టుకున్నాయి. ఈ సంధర్భంగా సైన్స్ ఎక్స్పోకు హాజరైన రేడియాలజిస్ట్, చల్లా అనిల్‌కుమార్, గైనకాలజిస్ట్, డా.చల్లా కృషి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మక శక్తిని, వాక్పటిమను పరిశోధనలో సాధనాల నమూనా నేపథ్యంలో విజ్ఞాన శాస్త్ర పరిధిని అధ్యయనం చేయటానిక అవకాశముందన్నారు. కార్యక్రమంలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ దిలీప్‌రెడ్డి, రవీంద్రబారతి పాఠశాలల ఛైర్మన్, ఎం.ఎస్.మణి, పాఠశాల నార్తాంధ్ర జోనల్ ఇంఛార్జ్, ఎన్.వేంకటేష్, ప్రిన్సిపాల్, ధర్మాన వాసుదేవరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

కుంభమేళాలో వైస్ ఎంపీపీ పుణ్యస్నానం

విశాలాంధ్ర - కొత్తూరు: కొత్తూరు వైస్ ఎంపీపీ, టీడీపీ నేత లోతు గద్ద తులసి వరప్రసాద్ రావు ఆయన సతీమణి కొత్తూరు మాజీ సర్పంచ్ ఇందిరా కుటంబ సభ్యులు ప్రయోగరాజ్ వద్ద గంగా నదిలో. స్నానాలు ఆచరించారు.

పశు వైద్య విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - పలాస: వెటర్నరీ యూనివర్సిటీ, విద్యార్థులకు ఇతర వైద్య కోర్సుల విద్యార్థులతో సమానంగా (బి.వి .ఎస్ సి, ఏ .హెచ్, ఎం .వి .ఎస్ సి, పి.హెచ్.డి) స్టైఫండ్ పెంచాలని ఏపీ రైతు సంఘం, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం పలాస ఆర్డీవో కార్యాలయంలో ఇన్చార్జ్ ఏవో ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మొజ్జాడ యుగంధర్ ,ఏపీ రైతు సంఘం జిల్లా కన్వీనర్ చాపర వేణు గోపాల్ లు మాట్లాడుతూ తిరుపతి, గన్నవరం, ప్రొద్దుటూరు, గరివిడి, తిరుపతి డైరీ టెక్నాలజీ విద్యార్థులు ఈనెల మూడవ తేదీ నుండి తమకు ప్రభుత్వం ఇచ్చే స్టైఫండ్ పెంచాలని దాదాపు 25 రోజులు క్లాసులు బహిష్కరించి శాంతియుత ఆందోళన చేస్తున్న కనీసం రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వాపోయారు. 2013 నుండి వెటర్నరీ విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చే స్టైఫండ్ కేవలం 7 వేలు,పీజీ విద్యార్థులకు నెలకు 9 వేలు , పి హెచ్ డి విద్యార్థులకు 10 వేలు రూపాయలు ఇస్తున్నారని అన్నారు. మెడికల్ విద్యార్థులకు నెలకు 25 వేలకు పైగా చెల్లిస్తున్నారని పశు వైద్య విద్యార్థులకు వైద్య రంగంలోని విద్యార్థులకు స్టైఫండ్ లో అత్యధిక వ్యత్యాసం చూపడం సరికాదని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. పశు వైద్య విద్యార్థులు ఇంటర్నెట్ షిప్ ప్రోగ్రాం చేయవలసి ఉంటుందని స్టాటిక్ ఫేస్, రాష్ట్రంలో వెటర్నరీ పాలీక్లినిక్ లకు వివిధ డైరీ ఫామ్ లకు, యానిమల్ డయాగ్నస్టిక్ ల్యాబ్ లకు, పశుశి శిక్షణ కేంద్రాలకు వెళ్లాల్సి ఉంటుందని ఆ సమయంలో వారు తామే సొంతంగా ఆహారం వసతి ఏర్పాట్ల చేసుకోవాల్సి ఉంటుందని, మరియు ప్రయాణ ఖర్చులు భరించాల్సి ఉంటుందన్నారు. ఇదంతా అధిక వ్యాయా ప్రయాసలతో కూడుకున్నదని కానీ ప్రభుత్వం ఇచ్చే స్టైఫండ్ 7 వేల రూపాయలు సరిపోవని విద్యార్థులు ఆందోళన చెందుతున్న వారి భవిష్యత్తును కూటమి ప్రభుత్వం గాలికి వదిలేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పశు వైద్య విద్యార్థులకు న్యాయమైన కోరికలను తక్షణమే పరిష్కరించాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రవి పాల్గొన్నారు.

అధికారులు స్పందించి న్యాయం చేయాలి

విశాలాంధ్ర-కవిటి :సబ్సిడీ సొమ్ము అందించటం మరచిన అదికారులు వారు బాకీ రుణానికి కోర్టు నోటీసులు ఇవ్వటం మత్స్యకారుల్లో ఆందోళన కలిగిస్తుంది. వీరంతా శుక్రవారం తమ కు అందించిన మిషనరీతో వచ్చి కవిటిలోని వెలుగు కార్యాలయం వద్ద ఆందోళన వ్యక్తంచేసారు. సిహెచ్.కపాసుకుద్దిలోని మత్స్యకార సంఘానికి చెందిన కె.పురుషోత్తంనకు 2023లో ప్రదానమంత్రి ఫుడ్ ప్రాసెస్ పథకం కింద బ్యాంకురుణాన్ని అందించి ఎండుచేపల తయారీకి మిషనరీని అం దించారు. అయితే రుణం వచ్చి మిషనరీ అందించినంతవరకు అదికారులు శిక్షణ ఇచ్చి అంతా బాగుందనిపించారు. కానీ ఆతర్వాత ఈ యూనిట్లకు అందించాల్సిన సబ్సిడీని మరచిపోయారు. ఇదంతా స్థానికంగా నున్న రైతు ఉత్పత్తిదారుల సంఘంనకు అనుబందంగానున్న మత్స్యకార సం ఘం ద్వారా కపాసుకుద్ది గ్రామానికి చెందిన మత్స్యకార సంఘానికి యూనిట్ను మంజూరు చేసారు. వీటిద్వారా చేపలు ఎండవేయటానికి సమయం పడుతుండటంతో మిషనరీ ద్వారా పనులు చేసేందుకు మత్స్యకారులు ఉత్సాహం చూపలేదు. దాంతో ఇటు బ్యాంకునుంచి తీసుకున్న రుణాన్ని తిరిగి చెల్లించటంలో వెనుకంజ వేసారు. దాంతో బ్యాంకు మేనేజరు సంబందిత బ్యాంకులోనున్న ఖాతాలను నిలుపుదల చేసి తీసుకున్న రుణాన్ని చెల్లించాలని కోర్టు నోటీసులును పంపించారు. దాంతో మత్స్యకారులు వెలుగు కార్యాలయం వద్దకు వచ్చి నిరసన తెలిపి తాము వద్దంటున్న బలవంతంగా యూనిట్లును కట్టబెట్టి ఇప్పుడు నోటీసులు రావటంతో మాబతుకులు నాశనమైపోతున్నాయని వాపోయారు. గత ప్రభుత్వంలో యూనిట్లును అందించిన అదికారులు సబ్సిడీ సొమ్మును మాత్రం అందించకపోవటంతో తీసుకున్న రుణం మత్స్యకారులకు భారంగా మారింది. ఇదే విషయమై వెలుగు డిపిఎం రామ్మోహన్ సంబందిత అదికారులను సంప్రదించి మత్స్యకారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కానీ మత్స్యకారులు మాత్రం తమకు అందించిన మిషనరీని వెలుగు కార్యాలయం వద్ద విడిచి వెనుతిరిగారు. సబ్సిడీ సొమ్ము రాకపోవటంతో మత్స్యకారులు తాము పొందిన రుణాన్ని సకాలంలో చెల్లించలేకపోయామని చెబుతున్నారు. అదికారులు స్పందించి న్యాయం చేయాలని లేకుంటే కోర్టు చుట్టూ తిరిగలేమని వాపోతున్నారు.

చలో విజయవాడ జయప్రదం చేయండి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా స్థానిక ఎన్ఆర్ దాసరి క్రాంతి భవనం లో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణి అప్పలరాజు అధ్యక్షతన శుక్రవారం రౌండ్ టేబుల్ సమావేశంలో జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం హయంలో జరిగిన సమ్మె కాలంలో మున్సిపల్ కార్మికులకు చేసిన ఒప్పందాలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని ఇచ్చిన హామీ కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలని ఆప్కాస్ రద్దుచేస్తే కార్మికులందరినీ కనీస వేతనాలు ఇచ్చి పర్మినెంట్ చేయాలని పర్మినెంట్ కార్మికులకు సరెండర్ లీవులు చెల్లించాలని, పని భారం కార్మికులపై తగ్గించి కార్మికుల సంఖ్యని పెంచాలని, మరణించిన కార్మికుల కుటుంబాలకు ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ప్రైవేట్ ఏజెన్సీలకు కాంట్రాక్టులు ఇచ్చి మున్సిపల్ కార్మికుల జీవితాలతో చలగాడటం ఆడవద్దని ఈ తదితర సమస్యలపై మార్చి 6 న అసెంబ్లీని ముట్టడిస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు టి. తిరుపతి రావు, (సీపీఐ) నాయకులు బి.శ్రీరామ్మూర్తి, చిక్కాల గోవిందరావు, వైఎస్ఆర్ ట్రెడ్ యూనియన్ నాయకులు బి.నాగరాజు, జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర నాయకుడు ఎమ్.వి మల్లేశ్వరరావు, మున్సిపల్ ఇంజనీరింగ్ నాయకులు కె.సతీష్, ఆర్టీసీ కలసి యూనియన్ అధ్యక్షుడు ఎల్.రాంబాబు, ఎన్.నిలం రాజు (ప్రజా సంఘాల నాయకులు) అధ్యక్షులు కె. వేణుగోపాల్ మున్సిపల్ నాయకులు జె.గురుమూర్తి, కుర్మారావు, సోగ్గాడు, సూర్యకల, అవినాష్, మెస్త్రీల సంఘం నాయకులు జి.చిన్నబాబు, మోహన్ కృష్ణ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

కులానికి ద్రోహం చేస్తే సహించేదిలేదు

విశాలాంధ్ర-టెక్కలి: కులానికి ఎవరు ద్రోహం చేసినా సహించేదిలేదని సొండి కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రత్నాల కాశీవిశ్వనాథ చౌదరి హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన టెక్కలిలో ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సొండి కులస్తులకు నాలుగు మద్యం షాపులు అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. కులగణాంకాలు ఇంకా కాలేదని దీంతో జనాభా ప్రాతిపథికన తమకు దుకాణాలు కేటాయించాలని కోరారు. భవిష్యత్‌లో మరిన్ని షాపులు తమ సామాజిక వర్గానికి వచ్చేలా రాష్ట్ర సంఘం సభ్యులు ఆదివారం శ్రీకాకుళంలో సమావేశమవుతున్నట్లు చెప్పారు.

రాష్ట్ర పునర్నిర్మాణానికి పునాదిలా బడ్జెట్

- రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ రాము

విశాలాంధ్ర-రణస్థలం: రాష్ట్ర పునర్నిర్మాణానికి పునాదిలా, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ ఉందని రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ గురజాపు రాము అన్నారు. మండల కేంద్రం లో ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్ అన్ని వర్గాలకూ ఆమోదయోగ్యంగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్రం పూర్తి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ.. రూ.3,22,359 కోట్లతో ప్రభుత్వం బడ్జెట్ లో కేటాయింపులు చేసి, స్వర్ణాంధ్ర నిర్మాణానికి బాటలు వేసిందని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి, హామీల అమలుకు సమ ప్రాధాన్యం ఇచ్చినట్లు చెప్పారు. పేద, మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా... బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ రైతు, మహిళల కొనుగోలు శక్తి పెరిగేలా రూపొందించారని ప్రశంసించారు.

నేటి నుంచి చక్రధర స్వామి వారి డోలోత్సవాలు

విశాలాంధ్ర-కవిటి: ఉద్దానప్రాంత భక్తులు ఆరాధ్యదైవంగా కొలుస్తున్న బెజ్జిపుట్టుగ గ్రామంలో వెలసివున్న శ్రీదేవి భూదేవి సమేత చక్ర పెరుమాళ్ళ స్వామి వారి డోలోత్సవాలు నేటితో ప్రారంభం కానున్నాయి.ఫాల్గుణ శుద్ధ విదియ 1 వ తేదీ (శనివారం) మొదలుకొని ఫాల్గుణ పౌర్ణమి మార్చి 14 వ తేదీ(శుక్రవారం) వరకు అత్యంత వైభవంగా వేడుకలు నిర్వహించనున్నారు. మార్చి 15 వ తేదీ (శనివారం) స్వామివారి డోలారోహనం నిర్వహించి పదిహేను రోజులపాటు డోలోత్సవాలు నిర్వహిస్తుంటారు. మార్చి 9 వ తేదీ నుండి 13 వ తేదీ వరకు శ్రీమన్నారాయణ సుదర్శన పెరుమాళ్ స్వామివారి తృతీయ బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చక స్వాములు ఆధ్వర్యంలో ఆలయ విగ్రహ ప్రతిష్టాపకులు శ్రీమాన్ ముప్పిరాల నారాయణ మూర్తి స్వామి వారిచే ఐదు రోజులపాటు వైదిక కార్యక్రమాలు నిర్వహించబడునని ఆలయ ధర్మకర్తలు తెలిపారు.

సూపర్ సిక్స్ హామీలకు కూటమి ప్రభుత్వం మంగళం

విశాలాంధ్ర-నరసన్నపేట: రాష్ట్ర ప్రజానీకానికి ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలకు కూటమి ప్రభుత్వం మంగళం పాడిందని వైసిపి జిల్లా అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్ విమర్శించారు. శుక్రవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంటూ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ రాష్ట్రంలోని అన్ని వర్గాలకు దగా చేసిందని కృష్ణదాస్ ఎద్దేవా చేశారు. భారీగా అప్పుల అంచనాలతో ముఖ్యమంత్రి, చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన బడ్జెట్ సంక్షేమం పేరుతో కోతల నాటకానికి తెర తీసిందన్నారు. గతంలో చేసిన కీలకమైన హామీలకు కూటమి ప్రభుత్వం మొండిచేయి చూపిందన్నారు. మహిళల శక్తి, నిరుద్యోగ భృతి, ఉచిత బస్సు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, దీపం తదితర పథకాలకు ప్రభుత్వం తీవ్రమైన కోత విధించిందన్నారు. భారీ అప్పులతోనే అమరావతి రాజధానిని నిర్మాణం చేస్తామని ప్రకటించిన కూటమి ప్రభుత్వం, మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామన్న పథకంపై నోరు మెదపలేదని విమర్శించారు.

ఘనంగా సైన్స్ దినోత్సవం

విశాలాంధ్ర-ఆమదాలవలస: పట్టణంలోని భవిత పాఠశాలలో సైన్స్ దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలకు చెందిన చిన్నారులు రూపొందించిన సైన్స్ ప్రాజెక్టులు ఆలోచింపచేశాయి. నీటి పీడనంతో రాకెట్ ప్రయోగం, చంద్రయ్య 3 ల్యాండ్ రోవర్, విద్యుత్తుతో సంబంధం లేకుండా ప్రకృతి గాలితో ఏసి వినియోగం, వాటర్ ప్యూరి పై వంటి ప్రయోగాలను అందరిని అలరించాయి. ఈ సందర్భంగా సైన్స్ ప్రాధాన్యతను తెలియజే స్తూ విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను అంతా ఆధ్యాంత తిలకించారు. ముందు ఈ సైన్స్ పరికరా లను ఉపాధ్యాయురాలు సంధ్య, గాయత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సువ్వారి మురళీధర్ రావు, డైరెక్టర్ ఎస్ సునీత, హెచ్ఎం కిల్లి వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా రామానుజన్ జయంతి

విశాలాంధ్ర సంతబొమ్మాళి: రామానుజన్ జయంతి సందర్భంగా సంతబొమ్మాళి మండలం దండు గోపాలపురం హై స్కూల్, సంతబొమ్మాళి ఎంపీ మోడల్ పాఠశాలలో శుక్రవారం ఘనంగా సైన్స్ దినోత్సవాలు నిర్వహించారు. మోడల్ పాఠశాలలో ఎంఈఓ లు జలుమూరు చిన్నవాడు, అర్జునుడు విద్యార్థులు ప్రయోగాత్మకంగా చేసిన ప్రాజెక్టులను పరిశీలించారు. దండుగోపాలపురంలో విద్యార్థులతో సైన్స్ ప్రయోగాలను చేయించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అంగూరు రామారావు, కోత చైతన్య, ఉపాధ్యాయులు తూట భాస్కరరావు, ఎల్వి రమణ తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీనీలకంఠేశ్వరస్వామి ఊరేగింపు

విశాలాంధ్ర- వజ్రపుకొత్తూరు: మండలం అక్కువల్లి గ్రామంలో శివరాత్రి పర్వదినం సందర్భంగా 3వ రోజు శుక్రవారం అక్కువల్లి శ్రీరామ సేవా సంఘం ఆధ్వర్యంలో మేక తాళలతో ఆట పాటలతో ఊరేగింపు నిర్వహించారు. రాత్రి శివాలయం ఆవరణలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినట్లు అధ్యక్షుడు మోస వరప్రసాద్, కమిటీ సభ్యులు తెలిపారు.

డొక్కరి రాజేష్ కుటుంబానికి రూ.5 లక్షలు రివార్డ్

విశాలాంధ్ర - సంతబొమ్మాళి: శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం చెట్ల తాండ్ర గ్రామానికి చెందిన డొక్కరి రాజేష్ కు రాష్ట్ర ప్రభుత్వం రూ. ఐదు లక్షలు రివార్డ్ ప్రకటించింది. గత ఏడాది జులై 15న జమ్మూ కాశ్మీర్, దొడా జిల్లాలో సంవత్సరంలో జరిగిన ఉగ్రవాదుల దాడిలో డొక్కరి రాజేష్ గాయాల పాలై కొద్దిరోజులు చికిత్స పొంది అనంతరం మరణించాడు. ఆ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. ఈ మేరకు డొక్కరి రాజేష్ కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు రివార్డును ప్రకటిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకి డొక్కరి రాజేష్ తల్లి పార్వతి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

చక్రతీర్థం..జనసంద్రం

విశాలాంధ్ర - ఎల్ఎన్‌పేట : శ్రీముఖలింగేశ్వరుడి చక్రతీర్థస్నానాలకు భక్తులు పోటెత్తారు. మహాశివరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా శుక్రవారం ఎల్ఎన్‌పేట మండలం మిరియాపల్లి వద్ద వంశధారనదిలో శ్రీముఖలింగేశ్వరుడికి చక్రతీర్థ స్నానాలు వైభవంగా నిర్వహించారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ,ఒడిస్సా తదితర ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చారు. శుక్రవారం మధ్యాహ్నం 1గంటల సమయంలో పార్వతీ పరమేశ్వరుల ఉత్సవమూర్తులను దక్షిణ ద్వారం నుంచి ఆలయ ప్రధాన అర్చకులు ప్రభాకరశర్మ, పెద్దలింగన్న అద్వర్యంలో మంగళవాయిధ్యాల నడుమ బయటకు తీసుకువచ్చారు. నందివాహనంపై ఉంచి ప్రత్యేక పూజలు చేచారు.అనంతరం నందివాహనంపై స్వామి వారి ఊరేగింపు ప్రారంబించారు. మిరియాపల్లి రేవుకు చేరుకోగా వేదమంత్రాల నడుమ ఉత్సవ మూర్తులకు చక్రతీర్థ స్నానాలు చేయించారు. అనంతరం మళ్లీ ఊరేగింపుగా స్వామివారిని శ్రీముఖలింగంలోని గర్భగుడికి తీసుకెళ్లి పూజలు చేశారు. వచ్చే భక్తులకు ఎలాంటి అవాంఛ నీయ ఘటనల చోటుచేసుకోకుండా పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఎస్పీ కె.వి మహేశ్వరరెడ్డి వెబ్‌కాస్టింగ్ ద్వారా చక్రతీర్థస్నాన ఘట్టాన్ని పరిశీలించారు.

భక్తులకు అన్నసంతర్పణ



విశాలాంధ్ర - ఎల్ఎన్‌పేట : చక్రతీర్థ స్నానాలకు వచ్చే భక్తులకు శుక్రవారం వాడవలస గ్రామంలో ప్రతీ యేటా అంగరంగ వైభవంగా జరుపుకునే లక్షలాదిమంది భక్తులకు జైశ్రీరామ్ వాడవలస సేవాసమితి అనే ట్రస్ట్ నుండి సుమారు 10వేల మందికి పులిహోరి పెకెట్లు మరియు మజ్జిగ,నీళ్లు అందజేశారు.దబ్బపాడు గ్రామంలో అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో సైన్సు దినోత్సవం

విశాలాంధ్ర-మందస: మండలం కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు యస్. గణేశ్వర రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సర్ సి వి రామన్ గూర్చి, ఆయన కనుగొన్న రామన్ ఎఫెక్ట్ గూర్చి ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేసారు. ఈ సందర్భంగా స్థానిక సైన్స్ ఉపాధ్యాయులు గణేశ్వరరావు మరియు యం లక్ష్మణరావు గార్లను స్థానిక సిబ్బంది మరియు విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు జి. భీమారావు,యస్ కిరణ్ కుమార్,యస్ అబ్రహం, పి రాంబాబు, యం దామోదరం,జి. గోపాలకృష్ణ,బి రమేష్, యస్ హారిక మరియు విద్యార్థులు పాల్గొన్నారు

రవీంద్ర భారతిలో ఘనంగా సైన్స్ ఎక్స్‌పో

విశాలాంధ్ర-సోంపేట: స్థానిక సోంపేట రవీంద్రభారతి పాఠశాలలో సైన్స్ ఎక్స్పో సంబరాలు అంబరాన్ని తాకిన రీతిలో యాజమాన్యం నిర్వహించింది.విజ్ఞాన శాస్త్రంలోని వివిధ అంశాలను నమూనాల, నివేదికల రూపంలో ప్రదర్శించదానికి ఒక వేదికను రవీంద్ర భారతి విద్యాసంస్థలు ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులలోని సృజనాత్మక శక్తిని వాక్పటిమను పరిశోధనలోని పదార్థాలు,సాధనాలు నమూనాల నేపథ్యంలో ద్వారా విజ్ఞాన శాస్త్ర పరిధిని అధ్యయనం చేయడానికి అవకాశం ఉంటుందని ముఖ్య అతిథిగా విచ్చేసిన టి.లక్ష్మణ (కెమిస్ట్రీ లెక్చరర్) అన్నారు. కార్యక్రమంలో యస్.మురళీ కృష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్ కె.సింహాచలం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.